

తగ్గిన చీనీ ధరలు

అనంతపురం వ్యవసాయ మార్కెట్‌యార్డులో సోమవారం చీనీకాయలు టన్ను గరిష్ట ధర రూ.18 వేలు పలికాయి.



స్థిరంగా టమాట ధరలు

టమాట ధరలు స్థిరంగా కొనసాగుతున్నాయి. అనంతపురం కక్కలపల్లి మండీలో సోమవారం కిలో టమాట గరిష్ట ధర రూ.30 పలికింది.

గరిష్టం/కనిష్టం
35.8°/24.6°

జిల్లా అంతటా సోమవారం పగలు, రాత్రి ఉష్ణోగ్రతలు స్థిరంగా నమోదయ్యాయి. ఆకాశం మేఘావృతమై అక్కడక్కడా తేలిక పాటి నుంచి తుంపర్లు పడ్డాయి. నైరుతి దిశగా గంటకు 8 నుంచి 12 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచాయి.

నిను మరువం రాజన్నా







అనంతపురంలో వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యేలు అనంత, శంకర్‌నారాయణ, ప్రజాప్రతినిధులు, నాయకులు, ఉరవకొండలో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పించిన విశ్వ

- ఘనంగా వైఎస్సార్ జయంతి
- జిల్లా వ్యాప్తంగా సంబరాలు
- మహానేత వైఎస్సార్ విగ్రహాలకు నివాళులర్పించిన పార్టీ శ్రేణులు
- హాజరైన మాజీ ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు

అనంతపురం కార్పొరేషన్: జిల్లావ్యాప్తంగా సోమవారం దివంగత నేత డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి 75వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మహానేత జయంత్యుత్సవాన్ని పురస్కరించుకుని వైఎస్సార్ సీపీ శ్రేణులు పెద్ద ఎత్తున సేవా కార్యక్రమాలు నిర్వహించాయి. జోహార్ వైఎస్సార్.. అమర్ రహే వైఎస్సార్ నినాదాలు మిన్నంటాయి. అనంతపురంలోని వైఎస్సార్ సీపీ జిల్లా కార్యాలయం వద్ద మాజీ ఎమ్మెల్యేలు అనంత వెంకటరామిరెడ్డి, శంకర్ నారాయణ, జెడ్పీ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, మేయర్ వసీం, పార్టీ జిల్లా అధ్యక్షుడు పైలా నరసింహయ్య ఆధ్వర్యంలో మహానేత విగ్రహానికి పూలమాలలతో ఘన నివాళులర్పించారు. కేక్ కట్ చేసి శ్రేణులకు పంచి పెట్టారు. అనంతరం జెడ్పీ కార్యాలయం ఆవరణలో ఉన్న వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పించారు.

- సంక్షేమ విప్లవంతో పాటు అభివృద్ధిని పరుగులు పెట్టించిన వైఎస్సార్‌ను ప్రజలు మరవరని మాజీ ఎమ్మెల్యే వై. వెంకట్రామి రెడ్డి అన్నారు. గుంతకల్లులో జరిగిన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వైవీఆర్ పాల్గొని వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పించారు. గుత్తి పట్టణంలోనూ పార్టీ శ్రేణులు వైఎస్సార్ విగ్రహానికి ఘన నివాళులర్పించాయి.
- బుక్కరాయసముద్రంలో నిర్వహించిన వైఎస్సార్ జయంతిలో ప్రభుత్వ మాజీ సలహాదారు ఆలూరి సాంబశివారెడ్డి, వైఎస్సార్ సీపీ నేత వీరాంజనేయులు పాల్గొన్నారు. ముసలమ్మకట్ట వద్ద ఉన్న వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలతో నివాళులర్పించారు.
- ఉరవకొండలో పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త వై.విశ్వేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు భారీ ర్యాలీగా క్లాక్‌టవర్ వద్ద ఉన్న వైఎస్సార్ విగ్రహం వద్దకు చేరుకున్నారు. మహానేత విగ్రహానికి క్షీరాభిషేకం చేసి గజమాల సమర్పించారు. జోహార్ వైఎస్సార్ అంటూ నినాదాలు చేశారు.
- కళ్యాణదుర్గం పట్టణంలోని పార్టీ కార్యాలయం, వైఎస్సార్ పార్క్‌లో ఉన్న వైఎస్సార్ విగ్రహానికి నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు. కేక్ కట్ చేశారు. మాజీ ఎంపీ తలారి రంగయ్య, నాయకులు ఉమామహేశ్వర నాయుడు, గోపాల్, శ్రీనివాసులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.
- రాయదుర్గంలోని ఆర్‌అండ్‌బీ అతిథి గృహం సమీపంలో ఉన్న మహానేత వైఎస్సార్ విగ్రహానికి మున్సిపల్ చైర్‌పర్సన్ పొరాళ్ల శిల్ప, పార్టీ నేత మెట్టు విశ్వనాథ రెడ్డి, రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌని ఉపేంద్ర రెడ్డి తదితరులు నివాళులర్పించారు. స్థానిక ఏరియా ఆస్పత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు.
- తాడిపత్రిలోని వైఎస్సార్ సర్కిల్‌లో ఉన్న దివంగత నేత వైఎస్సార్ విగ్రహానికి పార్టీ రాష్ట్ర కార్యదర్శి రమేష్‌రెడ్డి నివాళులర్పించారు. అనంతరం రమణమహర్షి అనాథాశ్రమంలో కేక్ కట్ చేసి పంచిపెట్టారు. చిన్నారులకు అన్నదానం చేశారు. వైఎస్సార్ సీపీ మహిళా విభాగం రాష్ట్ర కార్యదర్శి పేరం స్వర్ణలత తదితరులు పాల్గొన్నారు.
- రాప్తాడులో వైఎస్సార్ జయంతి నిర్వహించారు. దివంగత నేత విగ్రహానికి ఎంపీపీ జయలక్ష్మి, వైస్ ఎంపీపీ బోయ రామాంజినేయులు తదితరులు నివాళులర్పించారు.



వైఎస్సార్ జయంతి సందర్భంగా రాయదుర్గం ఆస్పత్రిలో బ్రెడ్లు, పండ్లు పంపిణీ చేస్తున్న వైఎస్సార్ సీపీ నేతలు



పార్టీ శ్రేణులతో కలిసి గుంతకల్లులో వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే వైవీఆర్



బుక్కరాయసముద్రంలో కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహిస్తున్న వైఎస్సార్ సీపీ నేతలు ఆలూరి సాంబశివారెడ్డి, వీరాంజనేయులు



కళ్యాణదుర్గంలో కేక్ కట్ చేస్తున్న మాజీ ఎంపీ తలారి రంగయ్య, వైఎస్సార్ సీపీ నేత ఉమ తదితరులు

న్యూస్‌రీల్

ఇసుక విధానంపై అవగాహన కల్పించాలి



పోస్టర్ విడుదల చేస్తున్న కలెక్టర్ వినోద్‌కుమార్

అనంతపురం అర్బన్: నూతన ఇసుక విధానంపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని కలెక్టర్ వి.వినోద్‌కుమార్ అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లోని రెవెన్యూభవన్‌లో పోస్టర్‌ను కలెక్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇసుక రవాణాకు వినియోగదారులు వాహనాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ వైఖోమ్ నిదియాదేవి, నగర పాలక సంస్థ కమిషనర్ మేఘస్వరూప్, డీఆర్‌ఓ జి.రామకృష్ణారెడ్డి, గనుల శాఖ అసిస్టెంట్ జియాలజిస్ట్ రామకృష్ణ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

విధుల నుంచి తొలగిస్తే చావే శరణ్యం

- పురుగు మందు డబ్బాతో బాధితుల నిరసన



ఎంఈఓ కార్యాలయంలో అధికారుల ఎదుట కన్నీరుమున్నీరవుతున్న బాధితులు

రాయదుర్గం: 'నిరుపేద దళిత కుటుంబంలో జన్మించాం. స్వీపర్ ఉద్యోగమే మాకు జీవనాధారం. పట్టణంలోని ఏపీ మోడల్ స్కూల్‌లో పదేళ్లుగా మరుగుదొడ్లు శుభ్రం చేసే విధులు నిర్వహిస్తున్నాం. మాకు ఏ పార్టీతో సంబంధం లేదు. ఇటీవల టీడీపీకి చెందిన ఓ మహిళా నాయకురాలు వచ్చి ఇక మీరు విధుల్లోకి రావొద్దని చెప్పారు. కాళ్లు పట్టుకుంటాం.. మమ్మల్ని తొలగించొద్దు అన్నా ఆమెకు మాపై కనికరం కలగలేదు. దీంతో దిక్కుతోచక ఆత్మహత్య చేసుకోవాలనుకున్నాం' అంటూ శానిటేషన్ వర్కర్లు ఆశా, యర్రమ్మ కన్నీటి పర్యంతమయ్యారు. సోమవారం పురుగు మందు డబ్బాతో స్థానిక ఎంఈఓ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఉన్నట్టుండి తమ బతుకులను బజారుపాలు చేస్తే ఎక్కడికెళ్లి బతకాలంటూ నిలదీశారు. న్యాయం జరగక పోతే కుటుంబం మొత్తం ఎంఈఓ కార్యాలయం ముందే ఆత్మహత్య చేసుకుంటామని హెచ్చరించారు. ఎంఈఓ-2 వెంకటరమేష్ వెంటనే అక్కడికి చేరుకుని పురుగు మందు డబ్బా లాక్కుని సర్దిచెప్పారు. ఈ సందర్భంగా బాధితులు మాట్లాడుతూ మరుగుదొడ్లు కడిగితే నెలకు వచ్చే రూ.6 వేలతోనే పిల్లల చదువు, కుటుంబ పోషణ జరిగేదన్నారు. పాఠశాల వాచ్‌మేన్లు ఈడ్చిపారేస్తాం అంటూ హేళనగా మాట్లాడారన్నారు. ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులును కలిసి తమ బాధను చెప్పుకుంటామని, అప్పటికీ న్యాయం జరగకపోతే చావే తమకు శరణ్యమంటూ వాపోయారు. ఈ విషయంపై మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లును వివరణ కోరగా.. టీడీపీ నాయకురాలు వచ్చి పాత వారిని విధుల్లోకి తీసుకోవద్దని చెప్పారన్నారు. కొత్తవారి పేర్లు పంపుతామని చెప్పి వెళ్లారన్నారు. ఎంఈఓ-2 వెంకటరమేష్ మాట్లాడుతూ.. ప్రస్తుతానికి వీరిని తొలగించలేదని, ఇందులో తమ ప్రమేయం ఏమీ లేదని చెప్పారు.

అర్జీల పరిష్కారంలో అలసత్వం వద్దు

- కలెక్టర్ వినోద్‌కుమార్



అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్ వినోద్‌కుమార్

అనంతపురం అర్బన్: సమస్యలపై ప్రజల నుంచి అందే అర్జీల పరిష్కారంలో అలసత్వం కనిపించకూడదని కలెక్టర్ వి.వినోద్‌కుమార్ అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లోని రెవెన్యూభవన్‌లో నిర్వహించిన ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ప్రజల నుంచి కలెక్టర్‌తో పాటు జెడ్పీ సీఈఓ వైఖోమ్ నిదియాదేవి, నగర పాలక సంస్థ కమిషనర్ మేఘ స్వరూప్, డీఆర్‌ఓ జి.రామకృష్ణారెడ్డి అర్జీలు స్వీకరించారు. వివిధ సమస్యలపై ప్రజల నుంచి 490 వినతులు అందాయి. కార్యక్రమం అనంతరం అర్జీల పరిష్కారంపై అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. సమస్యను క్షుణ్ణంగా తెలుసుకుని తగిన పరిష్కారం చూపించాలని చెప్పారు.

వినతులు కొన్ని...

- జీవనోపాధికి వ్యవసాయానికి అనువుగా ఉండే భూమి చూపాలని ఆర్మీ మాజీ ఉద్యోగి బీఎల్ నరసింహులు విన్నవించారు. పామిడి మండలం వంకరాజు కాలువ గ్రామం పొలం సర్వే నంబరు 35-4లో ఐదు ఎకరాల భూమిని గతంలో ఇచ్చారని, అయితే అది కొండగుట్ట కావడంతో వ్యవసాయానికి అనువుగా లేదని తెలిపారు. విచారణ చేయించి తనకు వేరొక చోట వ్యవసాయానికి అనువైన భూమిని కేటాయించాలని కోరారు.
- తమ భూమిని ఇద్దరు వ్యక్తులు దౌర్జన్యంగా ఆక్రమించేందుకు యత్నిస్తున్నారని కంబదూరు మండలం ములకనూరు ఎస్సీ కాలనీకి చెందిన అనంతమ్మ ఫిర్యాదు చేశారు. సర్వే నంబరు 225లో 5.06 ఎకరాలు తన పేరున రిజిస్ట్రేషన్ అయ్యిందని, అయితే ఇద్దరు వ్యక్తులు భూమి కొట్టేయాలని దౌర్జన్యం చేస్తున్నారన్నారు. తనకు, భూమికి రక్షణ కల్పించాలని కోరారు.
- తమ భూమిని వివాద జాబితాలో నుంచి తొలగించాలని కుందుర్పి మండలం ఏళ్లచింత గ్రామానికి చెందిన దేవరమ్మ విన్నవించారు. బసాపురం గ్రామ పొలం సర్వే నెంబరు 217-4బీలో తమకు 2.50 ఎకరాలు (పట్టా నంబరు 1921) ఉందన్నారు. 2015లో పట్టా, 1బీ, అండగల్, పాసు బుక్ ఇవ్వగా, వ్యవసాయం చేసుకుని జీవనం సాగిస్తున్నామని తెలిపారు. ఇప్పుడు ఆ భూమి వివాద జాబితాలో ఉందన్నారు. కలెక్టర్ కార్యాలయానికి వెళ్లి తొలగించుకోవాలని మండల రెవెన్యూ అధికారులు చెప్పారన్నారు. విచారణ చేసి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

తాగునీటి సమస్య తలెత్తరాదు

'జిల్లాలో ఎక్కడా తాగునీటికి ఇబ్బంది రాకూడదు. సరఫరాలో ఏదేని సమస్య వస్తే వెంటనే పరిష్కరించాలి. అక్రమ కొళాయి కనెక్షన్లను గుర్తించి తొలగించాలి' అని కలెక్టర్ వినోద్‌కుమార్ ఆదేశించారు. కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ వజ్రకరూరు మండలం కొనకల్లు గ్రామంలో నీటి సమస్యపై సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. వజ్రకరూరులో కొళాయి అక్రమ కనెక్షన్లు తొలగించాలని, లేనిపక్షంలో సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తాగునీటి సరఫరాకు సంబంధించి ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి అవసరమైన నిధుల మంజూరుకు ప్రతిపాదనలు పంపాలన్నారు. సమావేశంలో ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్‌ఈ ఎహసాన్‌బాషా, తదితరులు పాల్గొన్నారు.

పోలీసుల ఓవరాక్షన్

- పార్టీ కార్యకర్త పరామర్శకు వెళ్తున్న మాజీ ఎంపీని అడ్డుకున్న వైనం
- కాలినడకన సుమారు 2 కిలోమీటర్లు వెళ్లిన రంగయ్య



పోలీసులు వాహనాలను అనుమతించకపోవడంతో మలయనూరుకు కాలినడకన వెళ్తున్న మాజీ ఎంపీ

కళ్యాణదుర్గం/కుందుర్పి: కుందుర్పి పోలీసులు ఓవరాక్షన్ చేశారు. అనంతపురం మాజీ ఎంపీ, కళ్యాణదుర్గం నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త డాక్టర్ తలారి రంగయ్య మలయనూరు గ్రామ పర్యటనను అడ్డుకున్నారు. ఇటీవల టీడీపీ కార్యకర్తల దాడుల్లో మలయనూరుకు చెందిన పూజారి లక్ష్మీకాంత్ గాయపడ్డారు. దీంతో బాధిత కుటుంబాన్ని పరామర్శించేందుకు సోమవారం వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలతో మాజీ ఎంపీ బయలుదేరారు. ఈ క్రమంలో ఆయన కుందుర్పికి చేరుకోగానే ఎస్‌ఐ వెంకటస్వామి సిబ్బందితో కలిసి అడ్డుకున్నారు. పార్టీ కార్యకర్తలను పరామర్శించడానికి కూడా అనుమతి అవసరమా అంటూ ఈ సందర్భంగా ఎస్‌ఐను మాజీ ఎంపీ రంగయ్య నిలదీశారు. ఇది ప్రజాస్వామ్య దేశమని, తనను అడ్డుకునేందుకు అధికారం ఎక్కడుందంటూ ప్రశ్నించారు. అయినా, పోలీసులు మాట వినకపోవడంతో తన వాహనంతో పాటు నాయకుల వాహనాలను స్టేషన్ వద్దే ఉంచి కాలినడకన మలయనూరు బయలుదేరారు. సుమారు 2 కిలోమీటర్ల మేర నడుచుకుంటూ వెళ్లగా, పోలీసులు మరోసారి ఆయనను అడ్డుకున్నారు. ఈ విషయం తెలుసుకున్న మలయనూరు గ్రామస్తులు భారీగా తరలిరావడంతో కొద్దిసేపు ఉద్రిక్తత చోటు చేసుకుంది. ఈ క్రమంలో ఎస్పీ, కళ్యాణదుర్గం డీఎస్పీలతో రంగయ్య ఫోన్లో మాట్లాడారు. పోలీసులు ఏకపక్షంగా అధికార పార్టీకి వత్తాసు పలికితే ఎలా అంటూ నిలదీశారు. అధికార పార్టీ నేతల ఒత్తిళ్లకు తలొగ్గి తమను, కార్యకర్తలను ఇబ్బంది పెడితే ఊరుకునేది లేదన్నారు. రూరల్ సీఐ నాగరాజు అక్కడికి చేరుకుని వాహనాలు గ్రామానికి వెళ్లేందుకు అనుమతించడంతో ఉద్రిక్తత సద్దుమణిగింది. మాజీ ఎంపీ తలారి రంగయ్య మలయనూరు చేరుకుని లక్ష్మీకాంత్ కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం చెప్పారు. అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి తిప్పేస్వామి, మండల కన్వీనర్ సత్యనారాయణ శాస్త్రి, నాయకులు సుదర్శన్‌రెడ్డి, సోమనాథ్ రెడ్డి, ఎంఎస్ రాయుడు, మాజీ జెడ్పీటీసీ రాజగోపాల్, దొడ్లో తిప్పేస్వామి, భీమప్ప, కృష్ణమూర్తి, రామాంజినేయులు, శ్రీకాంత్, బొమ్మయ్య, రామిరెడ్డి, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

టీబీ డ్యాంలో 20 టీఎంసీల నీరు



తుంగభద్ర జలాశయం

బొమ్మనహాళ్/అనంతపురం సెంట్రల్: కర్ణాటకలోని హొస్పేట్ వద్ద ఉన్న తుంగభద్ర జలాశయంలో 20.851 టీఎంసీలకు నీరు చేరింది. సోమవారం ఉదయం 30,388 క్యూసెక్కుల నీరు డ్యాంలో చేరాయి. డ్యాం సామర్థ్యం 105.788 టీఎంసీలు కాగా, ప్రస్తుతానికి 20.851 టీఎంసీల వరకు నీరు నిల్వ అయ్యాయి. 1,633 అడుగుల ఎత్తుకు గాను 1,599.47 అడుగుల వరకు నీళ్లు నిలిచాయి. అవుట్‌ఫ్లో 156 క్యూసెక్కులుగా నమోదవుతోంది. జలాశయానికి ఎగువన ఉన్న శివమొగ్గ, శృంగేరి, తీర్థనహళ్లి, ఆగుంబే తదితర ప్రాంతాల్లో విస్తారంగా వర్షాలు కురుస్తుండటంతో తుంగభద్రకు భారీగా వరద నీరు వచ్చి చేరుతోంది.

క్లుప్తంగా

బీటెక్ విద్యార్థుల గ్యాంగ్‌వార్

- పలువురిని అదుపులోకి తీసుకుని స్టేషన్‌కు తరలించిన పోలీసులు



అదుపులోకి తీసుకున్న వారిని విచారిస్తున్న సీఐ రామకృష్ణారెడ్డి

రాప్తాడు రూరల్: ఓ యువతితో ప్రేమ వ్యవహారం విద్యార్థుల మధ్య గ్యాంగ్‌వార్‌కు దారి తీసింది. కొన్ని రోజులుగా కళాశాల ప్రాంగణానికే పరిమితమైన గొడవలు తారాస్థాయికి చేరుకోవడంతో బహిరంగ ప్రదేశంలో బాహాబాహీగా తలపడే స్థాయికి చేరుకుంది. పోలీసులు తెలిపిన మేరకు... ఎస్కేయూ సమీపంలోని అనంతలక్ష్మి ఇంజినీరింగ్ కళాశాలలో బీటెక్ చివరి సంవత్సరం చదువుతున్న ఇద్దరు విద్యార్థుల మధ్య ఓ అమ్మాయి ప్రేమ విషయంగా వివాదం నెలకొంది. ఈ క్రమంలో కళాశాల ఆవరణలో పలుమార్లు ఇద్దరూ కొట్టుకున్నారు. సోమవారం ఉదయం మరోమారు ఇద్దరూ కొట్టుకున్నారు. ఆ సమయంలో కళాశాలలోని కొందరు విద్యార్థులతో పాటు బయట వివిధ పనులు చేసుకుంటున్న వారూ మద్దతుగా నిలిచారు. అక్కడితో సమస్య సద్దుమణిగించకుండా సాయంత్రం ఓ గ్రూపులోని విద్యార్థికి మరో వర్గం విద్యార్థికి చెందిన కొందరు వ్యక్తులు ఫోన్ చేసి కళ్యాణదుర్గం రోడ్డులోని రజాక్ ఫంక్షన్ హాల్ వద్దకు రావాలని సవాల్ విసిరారు. దీంతో సదరు విద్యార్థి స్కార్పియో, ద్విచక్ర వాహనాల్లో దాదాపు 20 మందికి పైగా జనాన్ని పోగేసుకుని రజాక్ ఫంక్షన్ హాల్ వద్దకు చేరుకున్నాడు. అప్పటికే మరో గ్రూపునకు చెందిన దాదాపు 30 మంది పెట్రోలు బంకు వెనుక వైపు బహిరంగ ప్రదేశంలోకి వారిని తీసుకెళ్లి గొడవకు దిగారు. కొందరు కత్తులు కూడా సిద్ధంగా ఉంచుకుని బాహాబాహీకి దిగారు. అదే సమయంలో అక్కడకు చేరుకున్న బ్లూకోల్ట్స్ పోలీసులను చూడగానే ఒక్కసారిగా అందరూ పరుగుదీశారు. ఈ క్రమంలో స్కార్పియో వాహనం, మూడు బైకులను రజాక్ ఫంక్షన్ హాల్ వద్దే వదిలేశారు. సమాచారం అందుకున్న సీఐ రామకృష్ణారెడ్డి అక్కడికి చేరుకుని, చుట్టుపక్కల గాలించి కొందరిని అదుపులోకి తీసుకున్నారు. వాహనాలను పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఘటనపై విచారణ చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.

ఉద్యమంలా మొక్కల పెంపకం



మాట్లాడుతున్న కలెక్టర్ వినోద్‌కుమార్



హాజరైన అధికారులు

- ఇప్పటికీ నాటింది 6 వేల మొక్కలు మాత్రమే
- ప్రభుత్వ కార్యాలయాల్లో కార్యక్రమాలు చేపట్టాలి
- అధికారులకు కలెక్టర్ వినోద్‌కుమార్ ఆదేశం

అనంతపురం అర్బన్: జిల్లాలో మొక్కల పెంపకాన్ని ఉద్యమంలా చేపట్టాలని కలెక్టర్ వి.వినోద్‌కుమార్ పిలుపునిచ్చారు. ఇప్పటి వరకూ 6 వేల మొక్కలు మాత్రమే నాటారని, ఇది ఎంత మాత్రమూ ఆమోదయోగ్యం కాదన్నారు. మండల స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకూ అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో మొక్కలు నాటే కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టాలన్నారు. మొక్కల పెంపకం, ఉపాధి పనులు, ప్రభుత్వ కార్యక్రమాలు, కోర్టు కేసులు, రెడ్ క్రాస్ సభ్యత్వం, ఉద్యోగ విరమణలు, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం, తదితర అంశాలపై జిల్లా, డివిజన్, మండలస్థాయి అధికారులతో సోమవారం కలెక్టరేట్‌లో ఆయన సమీక్షించారు.

100 శాతం పూర్తి కావాలి..

అధికారుల తీరు చూస్తుంటే మొక్కల పెంపకాన్ని బాధ్యతగా భావిస్తున్నట్లుగా లేదనేది స్పష్టమవుతోందన్నారు. జిల్లాలో 10 లక్షల మొక్కలు సిద్ధంగా ఉన్నాయన్నారు. ఇప్పటి వరకూ కేవలం 6 వేల మొక్కలు మాత్రమే నాటారంటే పనితీరు ఎంత నిర్లక్ష్యంగా ఉందో అర్థమవుతోందన్నారు. ఉపాధి హామీ పథకం కింద తొమ్మిది వేల ఎకరాల హార్టీకల్చర్ ప్లాంటేషన్‌కు 40 వేల మొక్కల పెంపకానికి అనుమతి ఇచ్చామన్నారు. వేగవంతంగా పనులు చేపట్టి వారంలోపు పురోగతి చూపాలన్నారు. అవెన్యూ, బ్లాక్ ప్లాంటేషన్ 100 శాతం పూర్తి చేయాలన్నారు.

పెన్షన్ ప్రతిపాదనలు సిద్ధం చేయండి..

సామూహిక ఉద్యోగ విమరణ కార్యక్రమానికి సంబంధించి ఈ నెల 31వ తేదీన ఉద్యోగ విరమణ చేసే వారి పెన్షన్ ప్రతిపాదనలు సిద్ధం చేసి పంపించాలని కలెక్టర్ ఆదేశించారు. అలాగే ఆగస్టు, సెప్టెంబరు నెలల్లో ఉద్యోగ విరమణ చేసే వారి పెన్షన్ ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. అన్ని శాఖల పరిధిలోనూ ప్రత్యేక డ్రైవ్ చేపట్టి దిగువ స్థాయి ఉద్యోగులకు స్పెషల్ గ్రేడ్ పదోన్నతి కల్పించే కార్యక్రమం చేపట్టాలని ఆదేశించారు. సమావేశంలో జెడ్పీ సీఈఓ వైఖోమ్ నిదియాదేవి, నగర పాలక సంస్థ కమిషనర్ మేఘ స్వరూప్, డీఆర్‌ఓ జి.రామకృష్ణారెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

రెడ్‌క్రాస్ సభ్యత్వం తీసుకోవాలి..

ఇండియన్ రెడ్ క్రాస్ జిల్లా శాఖను రాష్ట్రంలోనే అగ్రస్థానంలో నిలిపే దిశగా కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. మండలస్థాయి నుంచి జిల్లాస్థాయి వరకూ అన్ని శాఖల అధికారులు, సిబ్బంది రెడ్ క్రాస్ తరఫున జీవితకాల సభ్యత్వం తీసుకోవాలని సూచించారు. ఇందు కోసం దరఖాస్తు ఫారం, ఐడీ ప్రూఫ్, రెండు ఫొటోలు అందించాలన్నారు. సభ్యత్వం ప్రక్రియ ఏడు రోజుల్లో పూర్తి కావాలన్నారు. వివరాల కోసం రెడ్ క్రాస్ కార్యదర్శి గోపీకృష్ణ (9849499788, 9666629797)ను సంప్రదించాలన్నారు.

నేడు జెడ్పీ సర్వసభ్య సమావేశం

- ఎన్నికల అనంతరం తొలి సమావేశం
- 11 మంది కొత్త ఎమ్మెల్యేలు, ఇద్దరు ఎంపీలు, ముగ్గురు మంత్రుల రాకకు ఏర్పాట్లు
- తరలిరానున్న రెండు జిల్లాల కలెక్టర్లు, ముఖ్య శాఖల అధికారులు

అనంతపురం సిటీ: జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం మంగళవారం జరగనుంది. కొత్త ప్రభుత్వం ఏర్పడి నెల రోజులైన నేపథ్యంలో తొలిసారి జరగనున్న సర్వసభ్య సమావేశానికి జెడ్పీ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ అధ్యక్షత వహించనున్నారు. రెండు జిల్లాల కలెక్టర్లు, సీఈఓ వైఖోమ్ నిదియాదేవితో పాటు 11 మంది ఎమ్మెల్యేలు, ఇద్దరు ఎంపీలు, ముగ్గురు మంత్రులు తొలిసారి జెడ్పీలో అడుగుపెట్టనున్నారు. దీంతో సమావేశం అత్యంత ప్రాధాన్యం సంతరించుకోనుంది. కొత్త ప్రభుత్వం అధికారంలోకి రావడంతో వైఎస్సార్‌సీపీకి చెందిన ఐదుగురు జెడ్పీటీసీ సభ్యులు ఇప్పటికే కూటమిలోకి చేరారు. వీరికి తోడు ఇద్దరు ఎంపీలు, 14 మంది ఎమ్మెల్యేలు తోడు కావడంతో ప్రతిపక్ష సభ్యుల సంఖ్య పెరిగింది. ఈ పరిస్థితుల్లో జరగనున్న జెడ్పీ సర్వసభ్య సమావేశం వాడీవేడిగా జరగనున్నట్లు అంచనా. దీంతో భారీ బందోబస్తుకు సన్నాహాలు చేశారు. ఇందుకు సంబంధించి ఎస్పీ గౌతమిశాలి కింది స్థాయి పోలీస్ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. జెడ్పీ క్యాంపస్‌లోని కార్యాలయాల్లో పని చేసే ఉద్యోగులతో పాటు ప్రజాప్రతినిధులు, పాత్రికేయులకు మాత్రమే అనుమతించనున్నారు. బయటి వ్యక్తులను ఎట్టి పరిస్థితుల్లోనూ కార్యాలయంలోకి అనుమతించబోరు.

అప్రమత్తంగా ఉండాలి



వీడియో కాన్ఫరెన్స్ మాట్లాడుతున్న రైల్వే జీఎం అరుణ్‌కుమార్ జైన్

గుంతకల్లు: ప్రసుత్త వర్షకాలంలో ప్రతి ఉద్యోగి విధి నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలని దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్‌జైన్ అదేశించారు. సోమవారం రైల్ నిలయం నుంచి జోనల్‌లోని డీఆర్‌ఎంలతో ఆయన వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. గుంతకల్లు నుంచి ఏడీఆర్‌ఎం సుధాకర్, తదితరులు పాల్గొన్నారు. రైలు మార్గం పటిష్టతతో పాటు వంతెనలు, సొరంగాలు వద్ద నిర్వహణ స్థితిపై ప్రాథమిక దృష్టి సారించాలన్నారు. అత్యవసర పరికరాలు, ఇసుక, బండరాళ్లు, పైపులు వంటి వాటిని సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. భారీ వర్షాలు కురిస్తే ప్రమాదానికి గురయ్యే వంతెనలు వద్ద 24 గంటలూ విధుల్లో ఉండేలా వాచ్‌మన్‌లను నియమించాలన్నారు.

జిల్లాను కుష్టువ్యాధి రహితంగా తీర్చిదిద్దాలి

- అధికారులకు కలెక్టర్ సూచన



పోస్టర్లను విడుదల చేస్తున్న కలెక్టర్ వినోద్‌కుమార్, తదితరులు

అనంతపురం అర్బన్: జిల్లాను కుష్టువ్యాధి రహితంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేయాలని అధికారులకు కలెక్టర్ వి.వినోద్‌కుమార్ సూచించారు. సోమవారం కలెక్టరేట్‌లో వైద్యారోగ్య శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కుష్టు వ్యాధిగ్రస్తులను గుర్తించే కార్యక్రమం, కుష్టువ్యాధి నిర్మూలన పోస్టర్లను ఆయన విడుదల చేసి, మాట్లాడారు. ఈ నెల 18 నుంచి ఆగస్టు 2వతేదీ వరకూ కుష్టు వ్యాధిగ్రస్తులను గుర్తించే కార్యక్రమాన్ని జిల్లావ్యాప్తంగా చేపట్టాలన్నారు. ప్రారంభదశలోనే కుష్టు వ్యాధిని గుర్తించి, సకాలంలో ఎండీటీ చికిత్సను అందజేయడం ద్వారా పూర్తిగా నయమవుతుందన్నారు. ప్రతి ఆరోగ్య కేంద్రంలోనూ ఈ చికిత్స ఉచితంగా అందిస్తారన్నారు. అలాగే డెంగీ నివారణలో ప్రజలను భాగస్వాములను చేయాలన్నారు. ఇందుకు సంబంధించిన పోస్టర్లను సైతం ఆయన విడుదల చేశారు. ఈ నెల 31వ తేదీ వరకూ డెంగీ వ్యతిరేక మాసోత్సవం నిర్వహించి, వ్యాధి లక్షణాలు, చికిత్సపై ప్రజలను చైతన్య పరచాలన్నారు. కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ వైఖోమ్ నిదియాదేవి, నగర పాలక సంస్థ కమిషనర్ మేఘస్వరూప్, డీఆర్‌ఓ జి.రామకృష్ణారెడ్డి, డీఎంహెచ్‌ఓ భ్రమరాంబదేవి, జిల్లా మలేరియా అధికారి ఓబులు, ఐసీడీఎస్ పీడీ శ్రీదేవి, తదితరులు పాల్గొన్నారు.

సిరిధాన్యాలతో ఆరోగ్యం పదిలం

- ఆహార స్వతంత్ర శాస్త్రవేత్త డాక్టర్ ఖాదర్‌వలి



సిరిధాన్యాలను పరిశీలిస్తున్న ఖాదర్‌వలి

రాప్తాడురూరల్: సిరిధాన్యాల ఆహారంతో ఆరోగ్యం పదిలంగా ఉంటుందని ఆహార స్వతంత్ర శాస్త్రవేత్త డాక్టర్ ఖాదర్‌వలి అన్నారు. అనంతపురం రూరల్ మండలం కురుగుంట సమీపంలోని మహిళా రైతుల వ్యవసాయ క్షేత్రంలో పండించిన వివిధ రకాల చిరు ధాన్యాలను సోమవారం ఆయన పరిశీలించారు. అనంతరం రైతులకు 'సిరి ధాన్యాల పంటల'పై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో మాట్లాడారు. ప్రపంచమంతా ఆహారం కలుషితమైందన్నారు. భారతదేశం ఈ పరిస్థితుల నుంచి బయట పడాలంటే మన దేశీయ చిరు ధాన్యాలను మళ్లీ వంటింట్లోకి తీసుకురావాలన్నారు. సంపూర్ణ ఆరోగ్యం కావాలంటే అరికలు, సామలు, అండుకొర్రలు, కొర్రలు, ఊదలు మూల ఆహారంగా తీసుకోవాలన్నారు. దీంతో ఆర్నెళ్ల నుంచి రెండేళ్లలో మొత్తం దేహంలో ఉన్న అనారోగ్యం పోతుందన్నారు. షుగర్, బీపీ, థైరాయిడ్‌తో పాటు చివరకు క్యాన్సర్‌ను సైతం దేహం నుంచి బయటకు పంపే శక్తి, తత్వం ఈ ఐదు ధాన్యాల్లో ఉందన్నారు. బియ్యం, చక్కెర, గోధుమ ఎక్కువగా వాడడం వల్ల చిన్న వయస్సులోనే బీపీ, షుగర్, థైరాయిడ్ తదితర రోగాల బారిన పడుతున్నామన్నారు. చిరు ధాన్యాల సాగుకు రైతులు ఆసక్తి చూపాలన్నారు. కార్యక్రమంలో రిటైర్డ్ ప్రొఫెసర్ గంగిరెడ్డి, రెడ్స్ సంస్థ నిర్వాహకురాలు భానూజ, సెర సంస్థ కుళ్లాయిస్వామి తదితరులు పాల్గొన్నారు.

పాత ఆహారపు అలవాట్లతోనే ఆరోగ్యం

కంబదూరు: పాత ఆహారపు అలవాట్లతోనే సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉంటారని డాక్టర్ ఖాదర్‌వలి సూచించారు. సోమవారం కంబదూరు మండలం కోటగుడ్డం, అచ్చంపల్లి, చెన్నంపల్లి గ్రామాల్లో సీఈఆర్‌ఏ, పాస్ స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో చిరుధాన్యాల సాగు, మహిళలకు ఉపాధి అంశంపై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు.

డిగ్రీ కళాశాలల్లో తనిఖీలు పూర్తి చేయండి



మాట్లాడుతున్న రెక్టార్ ప్రొఫెసర్ వెంకటనాయుడు

అనంతపురం: శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం పరిధిలోని డిగ్రీ కళాశాలల్లో మంగళవారంలోపు తనిఖీలు పూర్తి చేయాలని ఉన్నత విద్యామండలి ఆదేశించింది. ఎస్కేయూ రెక్టార్ ప్రొఫెసర్ జి. వెంకట నాయుడు అధ్యక్షతన పాలకమండలి సమావేశాన్ని సోమవారం ఆన్‌లైన్ విధానంలో నిర్వహించారు. వర్సిటీ పరిధిలో 62 అనుబంధ ప్రైవేట్ డిగ్రీ కళాశాలలు ఉండగా, ఇందులో అనుబంధ హోదా అనుమతిని (ఎక్స్చేంజ్ ఆఫ్ పర్మిషన్ (ఈఓపీ)) రెండు కళాశాలలకు రాలేదు. దీంతో 60 అనుబంధ డిగ్రీ ప్రైవేట్ కళాశాలల్లో 2024–25 విద్యా సంవత్సరానికి అడ్మిషన్లు నిర్వహిస్తారు. ఇందులో 59 కళాశాలల వివరాలు ఆన్‌లైన్‌లో పొందుపరిచారు. ఒక కళాశాల ఆన్‌లైన్‌లో వివరాలు నమోదు చేయలేదు. 11 కళాశాలల్లో నిజనిర్ధారణ కమిటీలు పర్యవేక్షణ చేయలేదు. వీటితో పాటు 13 ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు, 2 ఎయిడెడ్ కళాశాలల్లో నిజ నిర్ధారణ కమిటీలు మంగళవారం సాయంత్రంలోపు తనిఖీలు పూర్తి చేసి ఆన్‌లైన్‌లో వివరాలు నమోదు చేయాలని ఉన్నత విద్యామండలి నిర్దేశించింది. కార్యక్రమంలో ఎస్కేయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎంవీ లక్ష్మయ్య, సీడీసీ డీన్ ప్రొఫెసర్ కే. రాంగోపాల్, పాలకమండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఫిర్యాదుపై లోతుగా విచారించాలి



ఫిర్యాదుదారులతో మాట్లాడుతున్న ఎస్పీ గౌతమి శాలి

అనంతపురం: ప్రజల నుంచి అందే ఫిర్యాదులపై లోతుగా విచారించి చట్ట పరిధిలో పరిష్కారం చూపాలని ఎస్పీ గౌతమి సాలి అన్నారు. స్థానిక జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి ఎస్పీ అర్జీలు స్వీకరించారు. కుటుంబ తగాదాలు, రస్తా వివాదాలు తదితర అంశాలపై మొత్తం 133 ఫిర్యాదులు అందాయిరు. అనంతరం ఎస్పీ సంబంధిత పోలీసు అధికారులకు ఫోన్ చేసి మాట్లాడారు. చట్టపరంగా చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీలు ఆర్. విజయభాస్కర్ రెడ్డి, జి. రామకృష్ణ, సైబర్ సీఐ షేక్ జాకీర్ తదితరులు పాల్గొన్నారు.

ఎరువుల దుకాణాల్లో తనిఖీలు



ఫర్టిలైజర్ షాపును తనిఖీ చేస్తున్న అధికారులు

పెద్దవడుగూరు/గుత్తి: నకిలీ విత్తనాలు, ఎరువులు, క్రిమి సంహారక మందులు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని ఫర్టిలైజర్ దుకాణ నిర్వాహకులను తిరుపతి డీఆర్‌సీ భాస్కరయ్య హెచ్చరించారు. సోమవారం ఆయన పెద్దవడుగూరులోని శ్రీఆదిత్య ట్రేడర్స్, గుత్తిలోని వెంకటేశ్వర ఫర్టిలైజర్స్ దుకాణాలను తనిఖీ చేశారు. పెద్దవడుగూరులో స్టాక్ రిజిస్టర్, స్టాక్ బోర్డుకు తేడాలు ఉండడంతో స్టాప్ సేల్స్ జారీ చేయాలని ఏఓ మల్లీశ్వరిని ఆదేశించారు. గుత్తిలో రూ.6,32,404 విలువైన పురుగు మందులకు స్టాప్ సేల్స్ నోటీసులు జారీ చేశారు. 4 రకాల పురుగు మందులను శాంపిల్ సేకరించి ప్రయోగశాలకు పంపారు. కాగా, పెద్దవడుగూరులో తనిఖీల విషయం తెలుసుకున్న శ్రీహనుమాన్ ట్రేడర్స్ నిర్వాహకుడు దుకాణానికి తాళం వేసి, అజ్ఞాతంలోకి వెళ్లాడు. ఫోన్ ద్వారా అధికారులు పలుమార్లు సంప్రదించేందుకు ప్రయత్నించినా రెస్పాండ్ కాకపోవడంతో షాపు లైసెన్స్‌ను సరెండర్ చేయాలని ఆదేశాలు జారీ చేశారు. కార్యక్రమంలో గుత్తి ఏడీఏ వెంకట్రాముడు, అనంతపురం జేడీఏ కార్యాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

పురుగు మందుల విక్రయాల నిలుపుదల

గుంతకల్లు రూరల్/ఉరవకొండ: గుంతకల్లులోని ఫర్టిలైజర్ షాపులను స్థానిక ఏఓ స్వాతితో కలసి తిరుపతి డీఆర్‌సీ భాస్కరయ్య తనిఖీ చేశారు. కృష్ణా, అన్నదాత, సుదర్శన్ ఫర్టిలైజర్స్ షాపుల్లో నిర్వహించిన తనిఖీల్లో వ్యత్యాసాలను గుర్తించి రూ.4,15,309 విలువైన పురుగు మందుల విక్రయాలను నిలుపుదల చేస్తూ నోటీసులు జారీ చేశారు. అలాగే ఉరవకొండలోని భవానీ ఫర్టిలైజర్ షాపులో విజిలెన్స్ అధికారి విజయ్‌కుమార్, ఉరవకొండ ఏఓ శుభకర్‌తో కలసి తనిఖీలు చేపట్టారు.

'అనంత'లో ఏఎఫ్‌టీఎస్ ఏర్పాటు


- రీజనల్ జాయింట్ ట్రాన్స్‌పోర్టు కమిషనర్ ఎం.బసిరెడ్డి



రవాణా శాఖ అధికారులతో సమావేశమైన జాయింట్ కమిషనర్ ఎం.బసిరెడ్డి

హిందూపురం అర్బన్: వాహనాలకు కండీషన్ సర్టిఫికెట్ జారీ చేసేందుకు త్వరలో అనంతపురంలో ఆటోమేటెడ్ ఫిట్‌నెస్ టెస్టింగ్ స్టేషన్ (ఏఎఫ్‌టీఎస్)ను ఏర్పాటు చేయనున్నట్లు రీజనల్ జాయింట్ ట్రాన్స్‌పోర్టు కమిషనర్ ఎం.బసిరెడ్డి తెలిపారు. సోమవారం హిందూపురంలోని జిల్లా రవాణాశాఖ కార్యాలయాన్ని ఆయన తనిఖీ చేశారు. రవాణా శాఖ అధికారులతో సమావేశమై మాట్లాడారు. ప్రమాదాల నివారణే లక్ష్యంగా తరచూ రోడ్లపై వాహన తనిఖీలు తనిఖీలు చేపడుతూ లైసెన్స్‌లు లేని వారిపై ఎప్పటి కప్పుడు చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఇప్పటికే రవాణాశాఖలో ఆన్‌లైన్ ద్వారా 80కి పైగా సేవలు అందుబాటులోకి తీసుకువచ్చినట్లు గుర్తు చేశారు. డ్రైవింగ్ లైసెన్స్‌ల జారీకి ఏర్పాటు చేసిన ఆటోమేటెడ్ డ్రైవింగ్ టెస్టింగ్ ట్రాక్ తరహాలోనే అనంతపురం ఆటోమేటెడ్ టెస్టింగ్ స్టేషన్‌ను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. మరో నెల రోజుల్లో ధర్మవరం వేదిక రవాణా శాఖ సేవలు ప్రారంభించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. సమావేశంలో శ్రీసత్యసాయి జిల్లా డీటీసీ కరుణాసాగర్ రెడ్డి, ఎంవీఐలు వరప్రసాద్, రాణి, జయశ్రీ, శివశంకర్ పాల్గొన్నారు.

యువకుడి ఆత్మహత్య



మృతుడు రవిశంకర్

గుంతకల్లు టౌన్: తల్లి మందలించడంతో క్షణికావేశంలో ఓ యువకుడు ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసులు తెలిపిన మేరకు... గుంతకల్లులోని మస్తాన్ పేటకు చెందిన సుదర్శన్, అనిత దంపతుల కుమారుడు రవిశంకర్ (21) పెయింటింగ్ పని చేస్తుండేవాడు. కొన్ని రోజులుగా సుదర్శన్ అనారోగ్యంతో మంచాన పడ్డాడు. ఈ క్రమంలో కుటుంబానికి చేదోడుగా ఉంటాడనుకున్న రవిశంకర్ సైతం జులాయిగా తిరగడం మొదలు పెట్టాడు. దీంతో ఇంటి కనీస ఖర్చులకు సైతం చేతిలో చిల్లిగవ్వ లేక తల్లి ఇబ్బంది పడుతూ వచ్చింది. ఇదే అంశాన్ని రవిశంకర్‌కు తెలిపి జల్సా తిరుగుళ్లు మానుకుని బుద్ధిగా పనికి వెళ్లాలని హితవు పలికింది. దీంతో క్షణికావేశానికి లోనైన రవిశంకర్ సోమవారం సాయంత్రం ఇంట్లోనే బెడ్‌రూమ్‌లో ఫ్యాన్‌కు చీరతో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. విషయం తెలుసుకున్న సీఐ రామసుబ్బయ్య అక్కడకు చేరుకుని పరిశీలించి, కేసు నమోదు చేశారు.

సాక్షి క్లాసిఫైడ్స్

EDUCATION

DISTANCE EDUCATION

■ B.A, B.Com., B.Sc., B.B.A, M.A, M.Com, M.Sc., M.S.W, M.B.A, B.Lisc, M.Lisc, Contact : 9848116395, 8341772403 [A-190]

■ ఆంధ్ర యూనివర్సిటీ & ANU అడ్మిషన్స్ జరుగుచున్నవి. B.A, B.Com, B.Sc, (TM/EM) (All Groups), M.A, M.Com, M.Sc (All Subjects) M.B.A, M.S.W, B.Li.Sc, M.Li.Sc. డా॥ బి. మధుసూదన. ఫోన్: 83282 79245 [V- 6516]

B.PHARMACY / NURSING

■ AP EAPCET లో క్వాలిఫైడ్ స్టూడెంట్స్ కి బి.ఫార్మసీ, B.Sc. (నర్సింగ్) నందు ఫ్రీ ఎడ్యుకేషన్ + ఫ్రీ హాస్టల్ కలదు. జి. మురళి, 9030661651, అనంతపురం. [A-1276]

REAL ESTATE

PLOT FOR SALE

■ క్లోజింగ్ ఆఫర్: ఉత్తరం ఫేస్ ప్లాట్లు–5.50 లక్షలకే 3 ప్లాట్లు (8.25 cents) 3.75 లక్షలకే 2 ప్లాట్లు (5.50 cents) 2.00 లక్షలకే 1 ప్లాటు (2.75 cents) తాడిపత్రి గుత్తి హైవే పైన వేములపాడు తర్వాత గవర్నమెంట్ మోడల్ స్కూల్ ఆనుకొని 43 ఎకరాలలో అప్రూవ్డ్ ప్లాట్లు, విశాలమైన రోడ్లు. సం.ప్ర: 94907 63299. [L-800695]

PLOT FOR SALE

■ Plot.No.39 (8.84 Cents), Near Goutami Villas, Saptagiri Colony, Kakkalapalli Village, Anantapur for sale. Contact No.9966778780, 6304367885. [A-1274]

SERVICES

■ వ్యవసాయ, వ్యాపార, ప్రాపర్టీ మరియు వ్యక్తిగత కోసం అతి తక్కువ వడ్డీతో రుణాలు సిబిల్ అవసరం లేదు NPA కూడా దరఖాస్తు చేసుకోవచ్చు. 9872006329. [T-264]

WANTED

■ డ్రైవర్లు–2 కావలెను. అనంతపురం లోకల్ రాయల్ నగర్, వాటర్ ప్లాంటుకు డ్రైవర్లు కావలెను. # B.S.S. రెడ్డి, 9440367064, 9347006583. [A-193]

■ అనంతపురం శాన్వీ గ్రూప్ రియల్ ఎస్టేట్ కంపెనీ నందు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ ఫ్రీలాన్సర్ కావలెను. Q: 10th. జీతం + కమీషన్ కలదు. సెల్ : 9000198728. [A-7028]

■ ప్రముఖ House Keeping Product బిజినెస్ కోసం Distributors మరియు Sales Boys & Girls కావలెను. Ph: 7396800517 [HA-16303]

■ తాడిపత్రి ఏరియాలో రియల్ ఎస్టేట్ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ మరియు Door to Door Canvacing చేయుటకు Male/Female కావలెను. సం.ప్ర: 94907 63299. [L-800696]

■ ప్రముఖ కంపెనీలో పార్ట్ టైం మాన్యువల్ రైటింగ్ వర్క్ చేయుటకు స్త్రీ/పు కావలెను. వీక్లీ పేమెంట్స్ 3500/– మీ పేరు, అడ్రస్ కాల్/ వాట్సప్ చేయగలరు. 95026 15217 [M-1185241]

■ ప్రముఖ ఫైనాన్స్ కంపెనీ నందు పనిచేయుటకు కలెక్షన్ ఎగ్జిక్యూటివ్స్ (పు), బైక్ ఉండవలెను. టెలికాలర్ (స్త్రీ) కంప్యూటర్ నాలెడ్జ్ కావలెను. అనంతపూర్ వాస్తవ్యులకు ప్రా॥, ఆకర్షణీయమైన జీతం. 6303387829 [Y-758149]

■ అనంతపురం, గార్లదిన్నె బత్తాయి తోటలో పనికి మనిషి / ఫ్యామిలి కావలెను. రూం+ కరెంటు. భోజన వసతి కలదు . జీతం : రూ॥ 14,000/– సెల్ : 78010 11377. [A-195]

■ PCMR EM School, (Nagaluru), Dharmavaram. Wanted Teachers to Teach 6th to 10th Classes. Subjects English, Social & Hand Writing. Contact : 9885386684, 9505292219. [A-762319]

■ ప్రముఖ కంపెనీలో వర్క్ చేయుటకు కంప్యూటర్ ఆపరేటర్స్ కావలెను. జాబ్ @ నియర్ బై అనంతపురం. శాలరీ: రూ॥ 14,000/– విద్యార్హత ఏదైనా డిగ్రి సంప్రదించండి. సెల్ : 9440602651. [A-762325]

■ దండపాని రియల్‌ఎస్టేట్ సంస్థ నందు పనిచేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. ఫిక్స్ శాలరీ 10,000 నో టార్గెట్ అనుభవం కలవారికి ప్రాధాన్యత ప్లాట్ నెంబర్ 204, లోటస్ గ్రాండ్, రాంనగర్ అనంతపురం.Contact 8179020729. [A-196]

■ కావలెను. ఎలెక్ట్రిసిటీ మీటర్లకు డోర్ టు డోర్ సర్వే చేయుటకు, కస్టమర్ డేటా ఎంటర్ చేయుటకు 18–35 సం॥. వయస్సు గల స్త్రీ/ పురుషులు కావలెను. అర్హత : 10th & above ఇంగ్లీష్ వ్రాయడం, చదవడం అవసరం. # జెప్టిక్ కన్‌స్ట్రక్షన్ ప్రైవేట్ లిమిటెడ్. సెల్ : 9014981414, 9059451164. [A-187]

■ CC TV, సెక్యూరిటీ, Fir అలారమ్, బయోమెట్రిక్ సిస్టమ్స్ ప్రముఖ కంపెనీకి ఫీల్డ్ సర్వీస్ టెక్నీషియన్స్ కావలెను. Qly: ITI / అనుభవం, జీతం: 12K-20K PM. ✆ 93987 28839, 63007 40378 [B-1239374]

■ WALK IN INTERVIEW Sk Banana is a leading Banana Exporter in India invites applications from interested male candidates for the following post: Executive / Line Supervisor. Edu.Qual: Graduate (Agricultural Graduate Preferrable). Interview on: 21 st July-2024 ,Time:10 Am to 6 pm. @ YLN Grand, Tadipatri. Ph: 7780657829, 8095610250. [A-762323]

■ URGENTLY WANTED TEACHER'S for MATHS, ENGLISH, EVS in 1st to 5th EM Classes. Un-Trained (UG/PG) Also Preferable. COMPUTER FACULTY for 3rd to 9th. But 2 years Teaching Experience must. For staying Teachers providing Free Food & Accomodation. For daily travelling 30KM (TA). Contact : VIGNAN EM PRIMARY SCHOOL, Somandepalli, Near Penukonda, SRI SATHYA SAI (Dist) A.P. 8309913221, 9347986668. [A-1275]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజు ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడ మైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

సాక్షి ఉద్యోగ అవకాశాలు ప్రతి మంగళ, శుక్రవారములలో

క్లుప్తంగా

బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం



ఆలయంలో నోటీస్ అతికిస్తున్న ఐసీడీఎస్ సూపర్‌వైజర్ లావణ్య

ఆత్మకూరు: బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ లావణ్య తెలిపారు. సోమవారం మండలంలోని పంపనూరు సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవాలయంలో బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలను వివరిస్తూ నోటీస్ బోర్డు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. 18 సంవత్సరాలు పైబడిన అమ్మాయికి, 21 సంవత్సరాలు పూర్తయిన అబ్బాయికి మాత్రమే వివాహం చేయాలని తెలిపారు. వారి ఆధార్ కార్డు, ఓటరు కార్డు, జనన ధృవీకరణ పత్రం నిర్ధారించుకుని వివాహం చేయాలని సూచించారు. బాల్య వివాహాలు చేసినా, చేయించినా శిక్షార్హులని హెచ్చరించారు.

రేపటి నుంచి లేపాక్షి హస్తకళల ప్రదర్శన

అనంతపురం కల్చరల్: హస్తకళాకారులను ప్రోత్సహించడమే లక్ష్యంగా లేపాక్షి ఎంపోరియంలో ఐదు రోజుల పాటు హస్తకళా ప్రదర్శన ఏర్పాటు చేస్తున్నారు. సోమవారం నగరంలోని లేపాక్షి ఎంపోరియంలో జరిగిన సమావేశంలో ఎంపోరియం మేనేజర్ శ్రీనివాసులు వివరాలు వెల్లడించారు. సంప్రదాయ చేనేత వస్తువుల అమ్మకాలు ప్రదర్శన, మన సంస్కృతిని చాటే కళా ఉత్పత్తులను డిస్కౌంటు ధరలకే విక్రయాలుంటాయని తెలిపారు. 10 నుంచి 14 వరకు అనంత వేదికగా అద్భుత నైపుణ్యంతో సాగే ప్రదర్శనలో కొండపల్లి బొమ్మలు, ఏటికొప్పాక బొమ్మలు, లెదర్ పప్పెట్స్, కలంకారి, ఎంబ్రాయిడరీ వస్తువులు అందుబాటులో ఉంచామన్నారు. కార్యక్రమంలో ఎంపోరియం సిబ్బంది కాటమయ్య, అమరనాథ్, సురేష్, నాగార్జున, సుహాసిని తదితరులు పాల్గొన్నారు.

ఉచిత గర్భకోశ చికిత్స శిబిరం



పశువులకు గర్భకోశ పరీక్షలు చేస్తున్న అధికారులు

ఆత్మకూరు: మండలంలోని తోపుదుర్తి గ్రామంలో సోమవారం పశువైద్య అధికారులు ఉచిత గర్భకోశ చికిత్స శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా పెయ్య దూడలు మాత్రమే జన్మించేందుకు ప్రత్యేక సెమెన్ ఇంజక్షన్‌ను పశువులకు వేశారు. గ్రామంలో 47 పశువులకు గర్భకోశ పరీక్షలు నిర్వహించి, అందులో జబ్బును బట్టి వైద్య చికిత్సలు చేపట్టారు. ఉచితంగా మందులు అందజేశారు. అనంతరం పశువుల సంరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. కార్యక్రమంలో డీఏబీఏ ఎగ్జిక్యూటివ్ అధికారి సుధాకర్, పశువైద్య అధికారులు తేజశ్విని, గోపాలమిత్రులు, ఏహెచ్ఏలు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత



ప్రమాదంలో గాయపడిన కుటుంబానికి సాయం అందజేస్తున్న స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు

అనంతపురం కల్చరల్: రెండు రోజుల క్రితం గార్లదిన్నె వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన చిన్నారులకు అనంత స్వచ్ఛంద సంస్థలు అండగా నిలిచాయి. ప్రమాదానికి గురైన మాదిహ, మిస్బాలు ప్రాణాపాయస్థితిలో ఉన్నారని సామాజిక మాధ్యమాల ద్వారా తెలుసుకున్న హెచ్‌కేజీఎన్ (హజరత్ ఖాజా బంద నవాజ్) ట్రస్టు, రుద్ర ఫౌండేషన్, అనంత రెడ్ డ్రాప్స్ సంస్థలు స్పందించాయి. స్వయంగా సేకరించిన రూ.1.30 లక్షలను చిన్నారుల కుటుంబానికి అందించారు. సంస్థల ప్రతినిధులు రుద్రకృష్ణ, రాఘవ తదితరులు బెంగళూరులోని హాస్పిటల్‌కు వెళ్లి చిన్నారులను పరామర్శించారు. భవిష్యత్తులో సైతం ఆదుకుంటామని, వారి చదువులకు తోడ్పాటునందిస్తామని తెలిపారు.

21న బ్రాహ్మణ వధూవర పరిచయ వేదిక

అనంతపురం కల్చరల్: ఈ నెల 21న అనంత వేదికగా ఎఫ్‌ఓబీఎంఐఎస్ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి బ్రాహ్మణ వధూవర పరిచయ వేదిక నిర్వహించనున్నారు. ఈ మేరకు ఆ సంస్థ కార్యదర్శి కిరణ్ మాచిరాజు సోమవారం ఓ ప్రకటన విడుదల చేశారు. అనంతపురంలోని లక్ష్మీవేంకటేశ్వరస్వామి ఆలయంలో జరిగే మెగా వివాహ పరిచయ వేదికకు ఉభయ తెలుగు రాష్ట్రాలతో పాటు తమిళనాడు, కర్ణాటక ప్రాంతాలకు చెందిన వారు హాజరు కానున్నారు. ఉచిత రిజిస్ట్రేషన్‌కు 94940 67590, 93940 67590లో సంప్రదించవచ్చు.

పేదల గుండెచప్పుడు వైఎస్సార్

- మాజీ ఎమ్మెల్యేలు, అనంత వెంకటరామిరెడ్డి, మాలగుండ్ల శంకర నారాయణ
- ఘనంగా వైఎస్ రాజశేఖర రెడ్డి జయంతి
- నివాళులర్పించిన ప్రజాప్రతినిధులు, నాయకులు



వైఎస్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎన్ఎస్‌యూఐ నాయకులు, విద్యార్థులు



జెడ్పీ ప్రాంగణం వద్ద వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యేలు అనంత వెంకటరామిరెడ్డి, శంకరనారాయణ, పార్టీ జిల్లా అధ్యక్షుడు పైలా నర్సింహయ్య, పార్టీ శ్రేణులు

అనంతపురం కార్పొరేషన్: తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన మరుపురాని మహానేత దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని మాజీ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. సోమవారం జిల్లా పార్టీ కార్యాలయ ఆవరణలో మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్సార్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. తొలుత వైఎస్సార్ విగ్రహానికి మాజీ ఎమ్మెల్యేలు అనంత వెంకటరామిరెడ్డి, మాలగుండ్ల శంకర నారాయణ, జెడ్పీ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, మేయర్ వసీం, పార్టీ జిల్లా అధ్యక్షుడు పైలా నరసింహయ్య, తదితరులు నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి పార్టీ శ్రేణులకు అందించారు. మాజీ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.. ప్రతిపక్షంలో ఉన్నా.. అధికారంలో ఉన్నా ప్రజల నాడి ప్రకారం ముందుకెళ్లారన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యమంత్రిగా డాక్టర్ వైఎస్సార్ తీసుకున్న నిర్ణయాలతో అన్ని వర్గాల ప్రజలకు పెద్ద ఎత్తు సంక్షేమం అందినట్లు వెల్లడించారు.

అధికారంలో ఉన్నా.. లేకపోయినా ప్రజల కోసమే తాము నిలబడతామని స్పష్టం చేశారు. ప్రజా తీర్పును శిరసావహిస్తామన్నారు. మళ్లీ ముందుకెళ్తామన్నారు. భవిష్యత్తులో ప్రజలే అన్నీ గమనిస్తారన్నారు. ఎవరు నిజం చెప్పారు? ఎవరు సంక్షేమాన్ని అమలు చేశారో ప్రజలకు తెలుస్తుందని పేర్కొన్నారు. మాజీ ఎమ్మెల్యే శంకర నారాయణ మాట్లాడుతూ.. దివంగత ముఖ్యమంత్రి వైఎస్సార్ విప్లవాత్మక మార్పులను తీసుకువచ్చి ప్రజల గుండెల్లో నిలిచిపోయారన్నారు. గతంలో పాలించిన పాలకులెవరూ ఆ స్థాయిలో నిలవలేదన్నారు. ఫీజురీయింబర్స్‌మెంట్, ఆరోగ్య శ్రీ, జలయజ్ఞం తదితర పథకాలను తీసుకువచ్చారన్నారు. అనంతపురానికి కృష్ణా జలాలు తీసుకువచ్చి జిల్లా ప్రజల కలను సాకారం చేసిన గొప్ప వ్యక్తి వైఎస్సార్ అని కొనియాడారు. వైఎస్సార్ స్ఫూర్తితో, ఆయన ఆశయాలను కొనసాగించేందుకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఏర్పాటు చేసిన వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రజలకు పెద్ద ఎత్తున సంక్షేమాన్ని అందించారన్నారు. రానున్న రోజుల్లో పార్టీ అధినేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజల పక్షాన పోరాడుతామన్నారు. పార్టీ అధ్యక్షుడు పైలా నరసింహయ్య మాట్లాడుతూ.. మహానేత వైఎస్సార్ ఆశయ సాధన పార్టీ అధినేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డితోనే సాధ్యపడిందన్నారు. గత ప్రభుత్వంలో ఊహకందని సంక్షేమం, అభివృద్ధి అందించినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో జెడ్పీ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, మేయర్ వసీం, అహుడా చైర్మన్ మహాలక్ష్మి శ్రీనివాస్, డిప్యూటీ మేయర్లు కోగటం విజయభాస్కర్ రెడ్డి, వాసంతి సాహిత్య, వక్ఫ్‌బోర్డు జిల్లా చైర్మన్ కాగజ్‌ఘర్ రిజ్వాన్, పార్టీ బీసీ సెల్ జోనల్ ఇన్‌చార్జ్ రమేష్‌గౌడ్, అనుబంధ సంఘాల అధ్యక్షులు ఉమ్మడి మదన్‌మోహన్ రెడ్డి, ఎగ్గుల శ్రీనివాసులు, శ్రీదేవి, జేసీఎస్ జిల్లా కో ఆర్డినేటర్ వెన్నం శివరామిరెడ్డి, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొండ్రెడ్డి ప్రకాష్‌రెడ్డి, నగరాధ్యక్షుడు చింతా సోమశేఖర్ రెడ్డి, నగరాధ్యక్షురాలు కృష్ణవేణి, నాయకులు భారతి, రాధా, పార్వతి, శోభారాణి, దేవి, సుజాతరెడ్డి, రాధాకృష్ణ అనిల్‌కుమార్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

మేయర్ చాంబర్‌లో..

అనంతపురం కార్పొరేషన్: పేదల గుండెచప్పుడు మహానేత డాక్టర్ వైఎస్సార్ అని మేయర్ వసీం పేర్కొన్నారు. సోమవారం దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్సార్ జయంతిని నగరపాలక సంస్థలోని మేయర్ చాంబర్‌లో నిర్వహించారు. కేక్ కట్ చేసి, సంబరాలు చేసుకున్నారు. మేయర్ వసీం మాట్లాడుతూ.. జననేత డాక్టర్ వైఎస్సార్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో దేశంలోనే ఏ రాష్ట్రంలో లేని విధంగా సంస్కరణలు తీసుకొచ్చారన్నారు. ముస్లిం మైనార్టీలకు 4 శాతం రిజర్వేషన్ కల్పించి వారి జీవితాల్లో వెలుగులు నింపారన్నారు. మహనేత ఆశయాలను కొనసాగించడమే ఆయనకు మనమిచ్చే నిజమైన నివాళి అన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్లు కోగటం విజయభాస్కర్ రెడ్డి, వాసంతి సాహిత్య, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొండ్రెడ్డి ప్రకాష్‌రెడ్డి, కార్పొరేటర్లు సైఫుల్లాబేగ్, శేఖర్‌బాబు, చంద్రలేఖ, లీలావతి, కమల్ భూషణ్, నాయకులు జావెద్, గంగాధర్, రత్నమయ్య, దేవి, తదితరులు పాల్గొన్నారు.

జిల్లా కేంద్ర గ్రంథాలయంలో..

అనంతపురం: జిల్లా కేంద్ర గ్రంథాలయంలో వైఎస్సార్ జయంతి కార్యక్రమాలను నిర్వహించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్ పర్సన్ ఎల్ఎం ఉమాదేవి ఆదేశాల మేరకు జిల్లా జగన్ అభిమాన సంఘం అధ్యక్షుడు నీరుగంటి నారాయణ రెడ్డి, వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు గోవింద రెడ్డి, డీలర్ యల్లప్ప, హనుమంతు, ప్రసాద్, రహీం తదితరులు పాల్గొన్నారు.

సదాశివనగర్‌లో..

రాప్తాడురూరల్: అనంతపురం రూరల్ మండలం అక్కంపల్లి పంచాయతీ పరిధిలోని సదాశివనగర్‌లో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతి జరుపుకున్నారు. వైఎస్సార్‌సీపీ నాయకులు కేక్ కట్ చేశారు. వైఎస్ పాలన దేశానికే ఆదర్శంగా నిలిచిందని గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల మాజీ కన్వీనర్ బి.గోపాల్‌రెడ్డి, రాచానపల్లి సర్పంచ్ బండా అంజియాదవ్, ఎంపీటీసీ సభ్యుడు సంజీవరాయుడు, నాయకులు చంద్రశేఖర్‌రెడ్డి, మాధవరెడ్డి, నబీరసూల్, అల్లాబకాష్, రమణ, కాటమయ్య, రవి, అజయ్‌గౌడ్, జితేంద్రగౌడ్, నరసింహులు, ప్రభాకర్, రవినాయక్, గంగాధర్, గోవిందరాజులు పాల్గొన్నారు. అనంతపురం రూరల్ మండలం రాచానపల్లి పంచాయతీలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కేట్ కట్ చేశారు.

ఎన్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో ర్యాలీ..

అనంతపురం ఎడ్యుకేషన్: దివంగత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి తీసుకొచ్చిన విద్యా సంస్కరణలను కొనసాగించాలని ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యనమల నరేష్ డిమాండ్ చేశారు. వైఎస్సార్ జయంతిని పురస్కరించుకుని స్థానిక ఆర్ట్స్ కళాశాల నుంచి జిల్లా పరిషత్ సమీపంలోని రాజశేఖర్ రెడ్డి విగ్రహం వరకు విద్యార్థులతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం వైఎస్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాజశేఖర్ రెడ్డి పాలనలో రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి దిశగా పరుగులు పెట్టిందన్నారు. అన్ని రంగాల్లో విప్లవాత్మక మార్పులు చోటు చేసుకున్నాయన్నారు.

విద్యా వ్యవస్థలో సమూల మార్పులకు బలమైన పోరాటాలు చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఎన్ఎస్‌యూఐ అనంతపురం జిల్లా అధ్యక్షుడు ఓబిలేసు, జిల్లా ఉపాధ్యక్షుడు సురేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి అనిల్, ప్రదీప్, రాము, రాజేష్, గిరీష్, జోసెఫ్ పాల్గొన్నారు.



రాప్తాడులో..

వైఎస్సార్‌కు ఘన నివాళి

ఆత్మకూరు: మండలంలోని డీకే తండా, ముట్టాల, పాపంపల్లి, సింగంపల్లి, తలుపూరు, వడ్డుపల్లి, పి.యాలేరు, బి.యాలేరులో వైఎస్సార్ విగ్రహాలకు పార్టీ నాయకులు పూలమాలల వేసి నివాళులర్పించారు. కేక్ కట్ చేసి పంచిపెట్టారు. కార్యక్రమంలో కన్వీనర్ లక్ష్మీనరసింహులు, ఎంపీపీ హేమలత, యూత్ కన్వీనర్ కొండారెడ్డి, వైస్ ఎంపీపీ విజయ్, సర్పంచులు లక్ష్మీనారాయణ రెడ్డి, ఓబులేష్, ఎర్రిస్వామి నాయకులు బాలపోతన్న, వాసుదేవరెడ్డి, బంధూక మధు, వెంకట్రాముడు, పార్వతమ్మ, ఫణిరెడ్డి, ఈశ్వరరెడ్డి, నాగరాజు, తైదుల శివారెడ్డి, గోపాల్, శ్రీరాములు, బాలస్వామి రెడ్డి, అతిక్‌రెడ్డి, అంజినప్ప, పెద్దన్న, వెంకటేష్, హనుమంతు నాయక్, కృష్ణా నాయక్, రాము నాయక్, మహేష్, మాధన్న, నరసింహులు, గోవింద్, చిన్నారెడ్డి, వెంకట్రామిరెడ్డి, సోము, బుషిరెడ్డి, రాజశేఖర్, రామాంజి, పోతన్న, శీన వడ్డుపల్లిలో అశోక్, పరందాముడు, అశ్వర్థనారాయణ, పెన్నోబులేసు, పెద్దన్న తదితరులు పాల్గొన్నారు.



జిల్లా కేంద్ర గ్రంథాలయంలో డాక్టర్ వైఎస్సార్ విగ్రహానికి నివాళి అర్పిస్తున్న దృశ్యం



ఆత్మకూరులో వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



నినాదాలు చేస్తున్న వైఎస్సార్ విద్యార్థి విభాగం నాయకులు

సంక్షేమ పథకాల ప్రదాత రాజన్న

అనంతపురం: సంక్షేమ పథకాల ప్రదాతగా దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి చరిత్రలో నిలిచిపోయారని వైఎస్సార్ విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జీవీ లింగా రెడ్డి అన్నారు. ఎస్కేయూ ప్రధాన ద్వారం వద్ద డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా భారీ కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్‌తో నిరుపేదలకు సరస్వతీ కటాక్షం అందించిన వ్యక్తి అని ప్రశంసించారు. కార్యక్రమంలో వైఎస్సార్ విద్యార్థి విభాగం నాయకులు పి.హేమంత్ కుమార్, భానుప్రకాష్ రెడ్డి, శ్రీనివాస రెడ్డి, రమేష్, సురేష్, ఆకుతోటపల్లి సర్పంచ్ చిట్రా గురు ప్రసాద్, ఎంపీటీసీలు సోమశేఖర్ రెడ్డి, సునీల్ దత్తా రెడ్డి, వీరు యాదవ్, మహేష్, హరి, శ్రీనివాసులు, మనప్రీత్ రెడ్డి, సత్తిరెడ్డి, పరమేష్, నిరంజన్ రెడ్డి, శివ పాల్గొన్నారు.



రాచానపల్లిలో వైఎస్సార్ జయంతిలో పాల్గొన్న నాయకులు

ప్రజల గుండెల్లో నిలిచిన వైఎస్సార్

రాప్తాడు: బడుగు, బలహీన వర్గాల సంక్షేమమే ధ్యేయంగా పాలన అందించిన డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ప్రజల గుండెల్లో నిలిచిపోయారని ఎంపీపీ చిట్రెడ్డి జయలక్ష్మి, వైస్ ఎంపీపీ బోయ రామాంజనేయులు అన్నారు. సోమవారం 44వ జాతీయ రహదారిపై ఉన్న వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ జూటూరు శేఖర్, బీసీ సెల్ నాయకులు పసుపుల ఆది, చిట్రా వెంకటేష్, నాయకులు చిట్రెడ్డి సత్యనారాయణ రెడ్డి, పసుపుల నరసింహ గౌడ్, మాచెరెడ్డి చెన్నారెడ్డి, రవి, చిరుతల నాగేంద్ర, కొండారెడ్డి, కుళ్లాయప్ప, రామచంద్రా రెడ్డి, హన్మంత్ రెడ్డి, ఆనంద్ రెడ్డి, సింగారప్ప, వెంకట నారాయణ, బుడగ నాగరాజు, కపాడం ఆది, పసుపుల శేఖర్, నారాయణ రెడ్డి, గవ్వల నల్లప్ప తదితరులు పాల్గొన్నారు. హంపాపురంలో వైఎస్సార్ సీపీ శ్రేణులు 75 కేజీల కేక్ కట్ చేసి సంబరాలను ఘనంగా జరుపుకున్నారు. ఆయా గ్రామాల్లో పేదలకు బ్రెడ్లు, అన్నదానం చేశారు.

జోహార్ 'వైఎస్సార్'

అనంతపురం సిటీ: సంక్షేమ పథకాలను సృష్టించి, వాటి ఫలాలను అర్హులందరికీ అందేలా చూసి.. ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలచిపోయిన దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రజల పాలిట దైవంగా నిలచిపోయారని వైఎస్సార్‌సీపీ నేతలు అన్నారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్సార్ జయంతి సందర్భంగా అనంతపురం జిల్లా పరిషత్ కార్యాలయ క్యాంపస్‌లోని వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి నివాళులర్పించారు. ముందుగా అనంతపురం, పెనుకొండ మాజీ ఎమ్మెల్యేలు అనంత వెంకటమిరెడ్డి, మాలగుండ్ల శంకరనారాయణ, ఉభయ జిల్లాల జెడ్పీ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, మేయర్ మహమ్మద్ వసీం సలీం, డిప్యూటీ మేయర్లు వాసంతి సాహిత్య, కోగటం విజయభాస్కర్‌రెడ్డి, ఎమ్మెల్సీ మంగమ్మ, వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు పైలా నరసింహయ్య, పార్టీ బీసీ సెల్ జోనల్ ఇన్‌చార్జ్ బీసీ రమేష్‌గౌడ్, ఏడీసీసీ బ్యాంక్ మాజీ చైర్‌పర్సన్ లిఖిత తదితరులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడుతూ.. రాజీవ్ ఆరోగ్యశ్రీ, 108, 104, ఫీజు రీయింబర్స్‌మెంట్, ఉచిత విద్యుత్, జలయజ్ఞం వంటి అనేక పథకాలను ప్రవేశపెట్టి విజయవంతంగా అమలు చేసిన ఘనత వైఎస్సార్‌కే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో మైనారిటీ విభాగం జిల్లా అధ్యక్షుడు సైపుల్లా బేగ్, ఏడీసీసీ మాజీ చైర్మన్ పామిడి వీరా, మహిళా విభాగం ప్రతినిధులు కృష్ణవేణి, శ్రీదేవి, రాధ, దేవి, భారతి, నేతలు ఆలమూరు శీను, కార్పొరేటర్లు కమల భూషణ్, అనిల్‌కుమార్‌రెడ్డి, పార్టీ అధికార ప్రతినిధి చింతకుంట మధు, మార్కెట్‌యార్డు వైస్ చైర్మన్ ఓబిరెడ్డి, వివిధ విభాగాల నేతలు, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఎగ్గుల శ్రీను, మారుతీనాయుడు, కొండ్రెడ్డి ప్రకాశ్‌రెడ్డి, అనంతపురం రూరల్ జెడ్పీటీసీ సభ్యుడు చంద్ర, మాజీ సర్పంచ్ మూలింటి లోకనాథరెడ్డి, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

ఎంపీఈఓల సమస్యలు పరిష్కరించాలి

అనంతపురం సెంట్రల్: వ్యవసాయ శాఖలో కాంట్రాక్టు మల్టిపర్పస్ ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్స్ (ఎంపీఈఓ)గా పని చేస్తున్న సిబ్బంది సమస్యలను పరిష్కరించాలని ఎంపీఈఓల అసోసియేషన్ రాయలసీమ జోన్ అధ్యక్షుడు రెడ్డి ప్రసాద్ కోరారు. సోమవారం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణను కలిసి వినతిపత్రం అందజేశారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలన్నారు. శాశ్వత ఉద్యోగులుగా క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేశారు. చిత్తూరు జిల్లాకు కేటాయించిన సిబ్బంది ఓడీలను రద్దు చేసి సొంత జిల్లాకు కేటాయించాలని కోరారు. కార్యక్రమంలో అసోసియేషన్ నాయకులు శేషు, శివశంకర్, భాస్కర్‌నాయక్, గౌరీ, శ్యామల తదితరులు పాల్గొన్నారు.



ఎంపీ అంబికా లక్ష్మీనారాయణకు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం



అనంతపురం అశోక్ నగర్‌లోని హరిహర దేవాలయంపై కమ్ముకున్న మబ్బులు

చిరుజల్లులు

నగరంలో సోమవారం సాయంత్రం చిరుజల్లులు కురిశాయి. మధ్యాహ్నం నుంచి దట్టమైన మేఘాలు కమ్ముకోవడంతో చల్లని గాలులు వీచాయి. వారం రోజులుగా మేఘాలు కమ్ముకుంటున్న భారీ వర్షాలు కురవడం లేదు. వరుణుడు కరుణ చూపకపోవడంతో పంటలు సాగు చేసిన రైతులు వర్షాల కోసం ఎదురు చూస్తున్నారు.

– సాక్షి ఫొటోగ్రాఫర్, అనంతపురం:



టీవీ టవర్ సమీపంలో వర్షంలో తడుస్తూ వెళ్తున్న వాహనదారులు

ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులపై వివక్ష సరికాదు

అనంతపురం: ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులపై వివక్షత, వేధింపులు, అణచివేతలు అధికమయ్యాయని ఎస్సీ, ఎస్టీ సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు సాకే హరి అన్నారు. సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక సందర్భంగా పోలీస్ శాఖలో దళిత, గిరిజన ఉద్యోగులను వేధింపులకు గురిచేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఎస్పీకి వినతిపత్రం అందజేశారు. ప్రజలకు రక్షణ, భద్రత కల్పిస్తున్న పోలీస్ శాఖలో సైతం దళిత, గిరిజన ఉద్యోగుల పట్ల ఉన్నతాధికారులు పలు రకాలు వేధింపులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తాడిపత్రి సీఐ ఆనంద్ రావు ఆత్మహత్య, తెలంగాణ రాష్ట్రంలో ఎస్ఐ శ్రీరాములు శ్రీనివాస్ ఆత్మహత్యలు చేసుకున్నారన్నారు. కార్యక్రమంలో జేఏసీ నాయకులు సుంకన్న, రామకృష్ణ, కుమార్ , వన్నూరప్ప, ఓబులేసు, తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎస్సీ, ఎస్టీ సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు సాకే హరి

ఫిర్యాదుల స్వీకరణ

అనంతపురం కార్పొరేషన్: నగరపాలక సంస్థలో సోమవారం అదనపు కమిషనర్ శ్రీహరిబాబు నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో 6 ఫిర్యాదులు అందాయి. ఫిర్యాదులకు సకాలంలో పరిష్కారం చూపాలని సంబంధిత అధికారులను అదనపు కమిషనర్ ఆదేశించారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ వెంకటేష్, ఈఈ సూర్యనారాయణ, సుధారాణి, ఏసీపీ మారుతీప్రసాద్, టీపీఓ శిరీష, తదితరులు పాల్గొన్నారు.

మొహర్రం శాంతియుతంగా జరుపుకోండి

ఆత్మకూరు: గ్రామాల్లో మొహర్రం పండుగ జరుపుకునేందుకు తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలని సీఐ వెంకటేష్ నాయక్ తెలిపారు. సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఆయన విలేకరులతో మాట్లాడారు. అవాంఛనీయ ఘటనలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. గ్రామ పెద్దలతో మాట్లాడి అందరూ కలసి మెలసి పండుగను జరుపుకోవాలన్నారు.

జర్నలిస్టు పిల్లల ఉచిత విద్యకు దరఖాస్తుల ఆహ్వానం

అనంతపురం టవర్‌క్లాక్: జర్నలిస్టు పిల్లల ఉచిత విద్యకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ఏపీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు ప్రవీణ్ తెలిపారు. ఈ మేరకు సోమవారం ఓ ప్రకటన విడుదల చేశారు. అనంతపురంలోని జర్నలిస్టులు మల్లికార్జునకు, తాడిపత్రిలో రంగనాయకులుకు, గుంతకల్లులో మహమ్మద్ రఫీ, ఉరవకొండలో రమేష్‌క్కు, కళ్యాణదుర్గంలో లింగ ప్రసాద్, రాయదుర్గంలో కమాలాక్షుడుకు దరఖాస్తులు అందజేయాలన్నారు. శింగనమల, రాప్తాడు నియోజకవర్గాల జర్నలిస్టులు అనంతపురం నేతలను సంప్రదించాలని పేర్కొన్నారు.

13న పూరి జగన్నాథ రథయాత్ర

అనంతపురం కల్చరల్: అనంత వేదికగా సాగే పూరీ జగన్నాథ రథయాత్రకు మరోసారి భారీ ఎత్తున సన్నాహాలు చేస్తున్నారు. అంతర్జాతీయ కృష్ణ చైతన్య సంఘం (ఇస్కాన్) ఆధ్వర్యంలో జరగనున్న రథయాత్ర వివరాలను నిర్వాహకుడు దామోదర గౌరంగదాసు సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈనెల 13న మధ్యాహ్నం 2 గంటలకు స్థానిక కేఎస్‌ఆర్ కాలేజ్ వద్ద రథయాత్ర ప్రారంభమవుతుందన్నారు. 14న స్థానిక లలిత కళాపరిషత్తులో సాయంత్రం 5 గంటల నుంచి జగన్నాథ, బలరామ, సుభద్ర దేవి మూర్తులకు మహా అభిషేకం, అర్చన సేవ నిర్వహిస్తామన్నారు. అనంతరం ఇస్కాన్ జీబీసీ రేవతి రమణ ప్రభు అనుగ్రహ భాషణం ఉంటాయన్నారు.

15న మండల సర్వసభ్య సమావేశం

రాప్తాడు: స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఈనెల 15న మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ గీతావాణి సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 10:30 గంటలకు నిర్వహించే సమావేశానికి మండలంలోని ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు, మండల స్థాయి అధికారులందరూ హాజరుకావాలన్నారు. మండల స్థాయి అధికారులు తమ శాఖలకు సంబంధించిన ప్రగతి నివేదికలతో తప్పనిసరిగా రావాలని తెలిపారు. గైర్హాజరయ్యే అధికారులపై చర్యలు తీసుకుంటామన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

అనంతపురం టవర్‌క్లాక్: ఉమ్మడి అనంతపురం జిల్లాలో ప్రజా సమస్యలు పరిష్కరించేందుకు జై భీమ్ రావ్ భారత్ పార్టీ పోరాటాలు చేపడుతుందని పార్టీ జిల్లా అధ్యక్షుడు గట్టు రామాంజినేయులు అన్నారు. సోమవారం స్థానిక జిల్లా పరిషత్ కార్యాలయం ఎదురుగా ఉన్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ.. జై భీమ్‌రావ్ భారత్ పార్టీని జిల్లాలో బలోపేతం చేస్తామన్నారు. ప్రజా సమస్యలపై పోరాడేందుకు జిల్లాలో కమిటీలు ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. ప్రజలు సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అభ్యర్థి వెంకటేష్, తాడిపత్రి వీరనాగరాజు, యోహాన్, బండారు కుళ్లాయప్ప, కుమార్ పాల్గొన్నారు.